# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 386 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.04.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కాళేశ్వరం విచారణకు హాజరు కావడానికి మరింత సమయం కోరిన కేసీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3**

ఈ నెల 5వ తేదీన కమిషన్ ముందు హాజరు కావాల్సి ఉండగా, 11వ తేదీన హాజరయ్యేందుకు అనుమతి కోరిన కేసీఆర్

## జూన్ 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమంసీఎం చంద్రబాబు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 3**

ఏపీలో కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమం సీఎం చంద్రబాబు సమీక్ష కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపు ప్రస్తుతం 30.5 శాతంగా ఉన్న పచ్చదనాన్ని ఏటా 1.5 శాతం పెంచాలని లక్ష్యం 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించాలని నిర్దేశం రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జూన్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతో పాటు బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. "గత ఏడాది రాష్ట్రంలో పచ్చదనం 29 శాతం ఉండగా, ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఇది హర్షణీయం," అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంత విస్తరణతో కలిపి 2033 నాటికి పచ్చదనాన్ని 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి ఏటా కనీసం 1.5 శాతం మేర పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో కళకళలాడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీఆర్డీఏ పరిధిలోని అటవీ ప్రాంతంతో సహా మొత్తం పచ్చదనంపై శాటిలైట్ల సహాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలని, నాటిన ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు, అవసరమైతే సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం తీసుకునేలా ఒక విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను జపాన్ మియావకీ పద్ధతిలో అభివృద్ధి చేసి, రాబోయే మూడేళ్లలో స్పష్టమైన ఫలితాలు కనిపించాలని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## విపత్తు నిర్వహణకు స్పేస్ టెక్నాలజీ సాయం సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 3**

ఐదేళ్ల పాటు ఒప్పందం AWARE ప్లాట్‌ఫామ్‌ను మరింతగా అభివృద్ధి 42కి పైగా అప్లికేషన్లలో పనిచేయనున్న టెక్నాలజీ ప్రభుత్వ పాలనలో స్పేస్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగువేసింది. ఇందులో భాగంగా సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఇస్రో–ఆర్టీజీఎస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఐదేళ్ల పాటు సాగే ఈ ఒప్పందం ద్వారా శాటిలైట్ చిత్రాలు, శాస్త్రీయ సమాచారంతో AWARE ప్లాట్‌ఫామ్‌ను మరింతగా అభివృద్ధి చేయనున్నారు. ఇది వ్యవసాయం, వాతావరణం, విపత్తుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక తదితర విభాగాల్లో 42కి పైగా అప్లికేషన్లలో పనిచేయనుంది. ఆధునిక సాంకేతికతలను సమన్వయం చేసి... విపత్తుల నిర్వహణలో మెరుగైన ఫలితాలు అందించి ప్రజల భద్రతకు దోహదపడుతుంది. AWARE ప్లాట్‌ఫామ్ శాటిలైట్‌లు, డ్రోన్లు, IoT పరికరాలు, సెన్సార్లు, మొబైల్ ఫోన్ల ఫీడ్, సీసీటీవీ వంటి వనరుల నుంచి డేటాను సమగ్రంగా సేకరించి ప్రజలకు SMS, WhatsApp రూపంలో తక్షణ హెచ్చరికలు, సూచనలు చేస్తుంది. ఈ ఒప్పంద ద్వారా ముఖ్యంగా విపత్తు నిర్వహణలో ప్రజలకు అత్యంత ఖచ్చితమైన సమాచారం త్వరితగతిన చేరవేసే అవకాశం లభిస్తుంది. ఇస్రో డైరెక్టర్ రాజరాజన్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ మధ్య జరిగిన కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. లక్ష మంది టెక్ అప్రెంటీస్ ల శిక్షణా కార్యక్రమం దేశవ్యాప్తంగా ఐటీ పరిశ్రమ స్థితిగతులు, ఏపీలో టెక్ అవకాశాలపై నాస్కామ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సచివాలయంలో నాస్కామ్ అధ్యక్షుడు రాజేష్ నంబియార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ శ్రీనివాసన్ , నాస్కామ్ ఆర్ అండ్ డీ హెడ్ శివప్రసాద్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఐటీ రంగంలో ఏపీని ముందుకు తీసుకువెళ్లేందుకు స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని ప్రోత్సహించాల్సిన అంశాలపై సీఎం నాస్కామ్ ప్రతినిధులతో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ, ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో సాంకేతికత జోడింపు వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఐటీ పరిశ్రమకు అవసరమైన టెక్ నిపుణుల్ని (మిగతా 3 లో)

## నేటి తెలంగాణ వ్యాప్తంగా భూ భారతి ప్రారంభం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3**

ఈ నెల 20 వరకు జిల్లాల్లో రెవెన్యూ సదస్సులు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో భూభారతి సర్వేను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి







## జగన్‌కు దమ్ముంటే లోకేష్‌తో డిబేట్‌కు రావాలి.



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 3**

బడుగు బలహీన వర్గాల వెన్నుపోటుదారుడు జగన్. డైవర్ట్ పాలిటిక్స్ వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య తెనాలిలో గంజాయి బ్యాచ్‌కు మద్దతుగా జగన్ వెళ్లారు రాష్ట్ర ప్రజలు జగన్‌ను కామెడీగా చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం 70 శాతం హామీలు నెరవేర్చింది మంత్రి వాసంశెట్టి సుభాష్

## ఇండిగో విమానాన్ని ఢీకొన్న పక్షిఅత్యవసర ల్యాండింగ్ చేసిన పైలెట్



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 03**

పాట్నా నుండి రాంచీ వెళ్తున్న ఇండిగో విమానాన్ని దాదాపు 4,000 అడుగుల ఎత్తులో ఢీకొన్న రాబంద రాంచీ విమాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేసిన పైలెట్ ఘటన జరిగిన సమయంలో విమానంలో 175 మంది ప్రయాణికులు ఉన్నారని, అందరూ సురక్షితంగా ఉన్నారని పేర్కొన్న రాంచీ ఎయిర్పోర్ట్ అధికారులు




# కలెక్టర్ ద్వారా అవగాహన గోడ పత్రికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో విడుదల.




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్,03 నివాస్ న్యూస్ ప్రతినిధి:- తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారు ప్రతి సంవత్సరము ప్రపంచ పర్యావరణ దినోత్సవం అనగా జూన్ 5న పర్యావరణం పైన ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది అందులో భాగంగా ఈ సంవత్సరము మేడ్చల్ మల్కాజ్గిరి అదనపు జిల్లా కలెక్టర్ ద్వారా అవగాహన గోడ పత్రికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ డి. విజయేందర్ రెడ్డి, ఎడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), శ్రీమతి జేఎల్బి హరిప్రియ,(డి ఆర్ ఓ) జిల్లా రెవిన్యూ అధికారి, ఏ ఓ (ఏవో) శ్రీ రామ్మోహన్ (ఏ ఈ ఎస్)సహాయక పర్యావరణ శాస్త్రవేత్త జి. లింగయ్య పాల్గొనడం జరిగినది.

# భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని రూపకల్పన చేసింది



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాజూన్, 03 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

భూ సమస్యలను శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని రూపకల్పన చేసింది. భూ- భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి .... జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి.భూ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులందరు తమ తమ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో ఆర్జీలను రెవెన్యూ అధికారులకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి. రైతులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా నేటి నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్, మార్జాతిగూడ, శామీర్‌పేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాలలోని వార్డ్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని అక్కడి తహాశీల్దార్ ను, రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్ధేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవతీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించి, వారి ఆత్‌విశ్వాసం పెంపొందించాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్, శామీర్‌పేట్ తహాశీల్దార్లు రజిని, యాదగిరి రెడ్డి, డిప్యూటి తహాశీల్దార్ భాస్కర్, ఆర్ ఐ లు కావ్య, సాయిరామ్, సిబ్బంది ఆధిత్య, తదితరులు పాల్గొన్నారు.

# కదిలిందిర 'బడిబాట' విద్యా ఉద్యమమై - ప్రజాప్రభుత్వం ఎత్తిన ప్రధాన ఎజెండాయై....

ములుగు జిల్లా జూన్ 3 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

1) ఊరు వాడ గూడెం తాండ - తెలంగాణ క్షేత్రమంత ప్రతి బిడ్డా బడి చేరీబడిలో కొనసాగాలనీ కదిలిందిర


2)శిక్షణల అనుభవంతో నాణ్యమైన విద్యనిచ్చు మానసిక వికాసంతో విద్యా బుద్ధుల నిచ్చు కదిలిందిర

3) అధునాతన పరికరాలు అతినూతన విధానాల్తో విద్యార్థుల ధ్యాస పెంచి విజ్ఞానపు నిలయాలు చేయ కదిలిందిర

4) పేద సాద చదవాలి ఉ న్నంతంగ ఎదగాలి 'చదువులమ్మ' ఆశీస్సుతో 'విలువైన' వనరులవ్వాలి కదిలిందిర

5) సర్కారు బడి అంటే సమస్యల ముడి కాదు

బడుగుల బ్రతుకులన్నీ బాగుచేసే



గుడి అని.కదిలిందిర

సుతారి మురళీధర్ టీచర్ ఎస్ ఏ(ఎం) జడ్.పి.హెచ్.ఎస్ పత్తిపల్లి. మం జిల్లా: ములుగు. 9618939828. తెలంగాణ రాష్ట్రం

# ఎంఆర్ఓ అండదండలతో అక్రమ మట్టి దందా!



**సంగారెడ్డి , జూన్ 03,నివాస్ న్యూస్...**

హత్నూర మండలం, సికందర్పుర్ గ్రామ శివారు లో యథేచ్ఛగా మట్టి ని త్రవ్వి అక్రమ రవాణా చేస్తూ కొన్ని వందల లారీల ద్వారా నిరంతరం చీకటి వ్యాపారం కొనసాగుతుందని ఆ గ్రామ ప్రజలు బహిరంగానే మాట్లాడుతున్నారు. సికందర్పుర్ గ్రామానికి 60 లక్షల మేర ప్రతిఫలంగా సమర్పించు కొనే విదంగా ఆ 'బడా వ్యాపారి' తో మాట పూర్వకంగా ఒప్పందం జరిగిందని, కాబట్టి స్థానిక రాజకీయ నాయకులు, గ్రామస్తులు కూడా పరోక్షంగా సహకరిస్తున్నారని సమాచారం. ఈ చీకటి దందాకు యంఅర్ఓ పరోక్షంగా పూర్తి సహాయ సహకారాలు ఉన్నాయని అందువల్లనే ఈ అక్రమ మట్టి వ్యాపారం సాధ్యమవుతున్నదని చుట్టూ ప్రక్క గ్రామస్తులు చెవులు కొరుక్కొటున్నారు. గతంలో ఈ 'ఎంఆర్ఓ' సంగారెడ్డి మండలంలో 'భారీగా ముడుపులు' తీసుకోని సాక్షాత్తు తెలంగాణ హై కోర్ట్ లో వున్న డబ్ల్యూ. పి 24007/ 2003, తేదీ. 29-08-2023, నాడు ప్రతివాది నెం.5 గా వున్నా 'తహశీల్దార్ ఫర్హీన్ షేక్' దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లో వాస్తవాలకు బిన్నంగా తప్పుడు సమాచారం ఇచ్చినట్టు వ్రాతపూర్వకంగా సాక్షాధారాలు ఉన్నట్టు తెలుస్తుంది.

నాడు తెలంగాణ హై కోర్ట్ కు తప్పుడు సమాచారం ఇచ్చి, ఇతరులద్వారా భారీగా అవినీతికి ప్రభావితమైన ఈ తహిసీల్దార్, నేడు ప్రభుత్వ వనరులను దోచుకోవడానికి అక్రమ మట్టి రవాణా చేసే బడా వ్యాపారులకు పరోక్షంగా సహకరించి భారీగా అవినీతికి పాల్పడిందని అక్కడి ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. వాల్టా చట్టం తుంగలో త్రొక్కిన ఈ అధికారి అక్రమాలపై విచారణ చేస్తే తప్ప ఈ ప్రభుత్వ సంపద దోపిడీకి అరికట్టలేమని ఈ విషయం పట్ల జిల్లా పాలక అధికారి చర్యలు తీసుకొంటే తప్పు ఈ అసాంఘిక శక్తుల ఆగడాలకు తెరపడదని ఆ గ్రామా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైతులను విత్తనాలను అందజేసిన ఎమ్మెల్యే



నీవాస్ న్యూస్ ప్రతి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే కార్యక్రమంలో భాగంగా నేడు మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రం స్థానిక రైతు వేదిక వద్ద రైతులకు వరి.ఆర్ ఎన్ ఆర్ 15048 మరియు కంది ఐసీపీల్ 87119 ఆశారకం విత్తనాలను రైతులకు పంపిణీ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు " వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు ప్రభుత్వం నుండి అన్నివిధాల సహాయ సహకారాలు అందేలా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు ఇటి కార్యక్రమంలో తహీల్దార్ పి.మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, శరనప్ప, శ్రీనివాస్ రెడ్డి,వివేక వర్ధన్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,మహేష్, అంజి రెడ్డి, అయ్యాపు రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అశోక్ గౌడ్,మూర్తి, నరసింహ ,కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భారత్‌లో 4 వేలు దాటిన కరోనా కేసులు




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 03**

దేశవ్యాప్తంగా 4,026 కరోనా యాక్టివ్ కేసులు.. మరో ఐదుగురు మృతి.. అత్యధికంగా కేరళలో 1,416 కేసులు, ఏపీలో 28, తెలంగాణలో 4 యాక్టివ్ కేసులు.. కోవిడ్ నిర్ధారణ పరీక్షలను పెంచాలని వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలు

# రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఎన్‌టిఆర్ వైద్యసేవ కార్డులు

అమరావతి: తెల్లరేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఎన్‌టిఆర్ వైద్యసేవ కార్డులను జారీ చేస్తే రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను పూర్తి స్థాయిలో అరికట్టే అవకాశం ఉంటుందని శాసనసభ పిటీషన్ల కమిటీ అభిప్రాయపడుతున్నట్లు ఆ కమిటీ ఛైర్మన్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు తెలిపారు. మంగళవారం శాసనసభ ప్రాంగణంలోని ఆయన ఛాంబర్‌లో అనకాపల్లి, విశాఖ ఉత్తరం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పి. విష్ణుకుమార్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తమ కమిటీ త్వరలోనే ప్రతిపాదనలను పంపనున్నటు చెప్పారు. ప్రతి ప్రభుత్వ పథకానికి తెల్లరేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకోవడం వల్లే రేషన్ బియ్యం దుర్వినియోగం అవ్వడమే కాకుండా భారీ ఎత్తున స్మగ్లింగ్‌కు దారితీస్తోందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1.70కోట్ల బిపిఎల్ ఫ్యామిలీలు ఉన్నాయని, వాటితో దాదాపు 1.48కోట్ల కుటుంబాలకు తెల్లరేషన్‌కార్డులు ఉన్నట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ వైద్యసేవ కార్డులకే కాకుండా ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు, ఇతర ప్రభుత్వ పథకాల మంజూరీ విషయంలో రేషన్‌కార్డులను డీ లింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# ఆంగోత్ అరుణ దేవేందర్ దంపతుల నూతన గృహప్రవేశానికి హాజరైన లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్

హనుమకొండ జిల్లా జూన్ 3 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లో ఆంగోత్ అరుణ దేవేందర్ దంపతుల నూతన గృహప్రవేశానికి హాజరైన రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్ లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్ బిల్డర్ భూక్య రాధా రాజు నాయక్ బోడ బాలమణి రాజేందర్ ఆంగోత్ శారద రవి గోపాల్ పూర్ టీచర్ రాజు నాయక్ బోడ బాలి భీమా నాయక్ గుగులోతు పులి రాజు నునావత్ జవహర్ లాల్ అజ్మీర వెంకటేష్ తిరుపతి బోడ దేవేందర్ అనిత జీవన్ నాయక్ జ్యోతి బిక్షపతి లక్ష్మణ్ వెంకన్న సునీల్ షీలా రమేష్ మంగ సాగోని నీలా శీను శారద శంకర్ బద్రి కిషన్ శాంతి లాలు మంగమ్మ మంజీ నాయక్ మొదలైన వారు పాల్గొని నూతన గృహప్రవేశం తో పాటు అరుణ దేవేందర్ ఇద్దరు పిల్లలను ధోతి పంచగట్టు కార్యక్రమం



కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అరుణ దేవేందర్ ఇద్దరు పిల్లలను ఆశీర్వదించడం జరిగింది

# జగన్ అరెస్ట్ ను గుర్తు చేస్తోన్న సజ్జల !?

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్3**

ఏపీ లిక్కర్ స్కామ్ లో జగన్ రెడ్డి అరెస్ట్ ఖాయమని ఆ మధ్య వైసీపీ నేతలు ప్రిపేర్ అయిపోయారు. జగన్ కూడా తాను విజయవాడలోనే ఉంటా..పోలీసులు ఎప్పుడైనా రావచ్చునని ఛాలెంజ్ చేశారు. అరెస్ట్ భయమో మరెమిటో మరుసటి రోజే జగన్ బెంగళూరుకు బయల్దేరి షాక్ ఇచ్చారు.ఆ తర్వాత రాష్ట్రమంతా మహానాడు హడావిడి నెలకొనడంతో జగన్ అరెస్ట్ ఇప్పట్లో ఉండదని అంతా ఫిక్స్ అయ్యారు. మహానాడు పూర్తి అయింది. దాంతో జగన్ రెడ్డి అరెస్ట్ కు కౌంట్ డౌన్ మొదలైనట్లేనని సజ్జల పరోక్షంగా చెప్పేశారు. కూటమి ప్రభుత్వం ఇష్టారీతిన కథ అల్లుకుంటూ కేసులు పెడుతున్నారని, అక్రమ కేసులు జగన్ వరకూ వెళ్తాయేమో అంటూ చెప్పుకొచ్చారు. అయినా , జగన్ పై ఇష్టారీతిన కేసులు పెట్టడానికి ఏం లేదు. ఆల్రెడీ ఆయనపై బోలెడన్నీ కేసులు ఉన్నాయి. విచారణ కూడా జరుగుతోంది. ఏ కేసులో ఎప్పుడు అరెస్ట్ అవుతారో చెప్పలేం. అలాంటిది ఆయనపై కొత్తగా కేసులు పెట్టనక్కరలేదనే వాదనలూ ఎప్పటి నుంచో ఉన్నాయి. అయినా సజ్జల తాజా కామెంట్స్ వెనక ఏదో పెద్ద కథ ఉందని వైసీపీలో కొత్త చర్చ ప్రారంభమైంది. జగన్ పై కేసులు నమోదు చేస్తారని



ఆయన మాట్లాడారంటే లిక్కర్ కేసులో జగన్ పాత్రను కూటమి సర్కార్ కు మరోసారి గుర్తుచేస్తున్నారా? అని పార్టీలోని సజ్జల వ్యతిరేకులు చర్చించుకుంటున్నారు. జగన్ అరెస్ట్ అవుతే పార్టీ అంతా సజ్జల హ్యాండోవర్ లోకి వెళ్తుంది. ఆయన అరెస్ట్ అయినా తొందరగా బయటకు రారని న్యాయనిపుణులు కూడా చెబుతున్నారు. అదే జరిగితే వైసీపీని సజ్జల చేతిలో పెట్టి జగన్ జైలుకు వెళ్తారని, అందుకే సజ్జల తొందరపడుతున్నారని టాక్ వినిపిస్తోంది.

# 'రిప్' అంటే అర్థం ఏంటి ? ఎందుకు,ఎక్కడ వాడాలి..

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు బిజ్వార్ మహేష్ గౌడ్ ప్రత్యేక కథనం...... తెలుసుకోకుండానే 'రిప్' అని పెట్టడం ఒక ఆచారంగా మారిపోయింది.కానీ ఈ పదాన్ని ఎవరు ఉపయోగించాలి ఎవరికోసం ఉపయోగించాలో చూద్దాం. అసలు ఎవరైనా మరణ వార్త విన్నప్పుడు 'రిప్'అనే పదం వాడటం మన సంస్కృతిలో లేదు.పాశ్చాత్య మతాలైన క్రైస్తవ0,ఇస్లాం ఆచారాల నుంచి పుట్టింది.హిందూ ధర్మం గురించి మర్చిపోవడం వల్ల జనాలకు ఈ పదం వాడుక దాని అర్థం మీద అవగాహన లేకుండా పోయింది."రిప్" అనే పదానికి అర్థం రెస్ట్ ఇన్ పెస్ శాంతిగా శయనించి శాశ్వత నిద్రను పొందు) ఈ పదం కేవలం ఎవరైతే గొయ్యి తవ్వి పాతి పెడతారో వాళ్ల కోసం మాత్రమే వాడాలి అంటే ముస్లిం లేదా క్రైస్తవులు మరణించినప్పుడు ఈ పదం వాడొచ్చు.ఎందుకంటే వారి ఆచారం ప్రకారం వారు మరణానంతరం ఆ వ్యక్తిని పాతిపెట్టి పడుకోమని చెప్పి ఎప్పుడైనా "జడ్జిమెంట్ డే "లేదా "ఖయామత్ కే దిన్" వచ్చినప్పుడు ఈ శివాలన్నీ పునర్జీవులు అవుతాయని వారు నమ్ముతారు.అంటే అప్పటివరకు విశ్రాంతిగా శయనించమని ఆర్ ఐ పి అని రాస్తారు లేదా కోరుకుంటారు. కానీ హిందూ ధర్మం సాంప్రదాయాల ప్రకారం శరీరం భౌతికమైనది,ఆత్మ అమరమైనది,అందుకే హిందూ ధర్మంలో మరణించిన వ్యక్తిని కట్టెలు నెయ్యితో యథాశక్తి కాలుస్తారు.అంటే ఒక హిందూ చనిపోతే "రిప్"రెస్ట్ ఇన్ పెస్ అని రాయడంలో అర్థమే లేదు.హిందూ ధర్మం ప్రకారం ఎవరైతే మరణిస్తే వారి ఆత్మ వేరొక దేహంలోకి వెళుతుందని పునర్జీవం పొందుతుందని నమ్ముతారు.ఆ ఆత్మకు కొత్త దశ/సద్గతి ప్రాప్తించాలని శ్రాద్ధ కర్మలు శాంతి పాఠాలు చేస్తారు.అంటే హిందూ ఎవరైనా



మరణిస్తే వారి ఆత్మకు శాంతి చేకూరాలని లేదా వినమ్ర శ్రద్ధాంజలి లేదా శ్రద్ధాంజలి అని మాత్రమే రాయాలి.ఫ్యాషన్ కోసమో స్టైల్ గా ఉంటుందనో లేదా తెలియకుండానో లేదా గుంపులో మందలాగా "రిప్" అని రాయకూడదు.అదే క్రైస్తవం లేదా ముస్లింలు మరణించినప్పుడు 'రిప్' అని రాయవచ్చు. ఈ మధ్య శ్రద్ధాంజలి అని రాయడానికి కూడా బద్ధకించి షార్ట్కట్లు వెతుక్కుంటున్నాం.ఆ క్రమంలోనే ఈ "రిప్" మనకు అంటుకుంది.అవివేకంతో ఒకరు చేశారని దానినే గుడ్డిగా ఫాలో అవుతున్నాం.ఈ విషయం ఎవరినీ ఉద్దేశించినది కాదు కేవలం వాస్తవాలు తెలియచెప్పడం కోసమే,అందుకే ఇప్పటికైనా భవిష్యత్తులో ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటారని ఈ విషయం తెలియని చాలామందికి తెలియపరుస్తారని కోరుకుంటున్నాం.

# సెక్స్ వర్కర్లలో కర్నాటక టాప్‌ఏపి సెకండ్ రెడ్ లైట్ హాట్ స్పాట్ లో తెలంగాణకే ప్రథమం



**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3**

న్యూ ఢిల్లీ- దేశవ్యాప్తంగా సెక్స్ వర్కర్ల సంఖ్య భారీగా పెరుగుతోందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. మహిళా సెక్స్ వర్కర్లు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయని తేల్చింది. ఈ మేరకు ప్రోగ్రమాటిక్ మ్యాపింగ్ అండ్ పాపులేషన్ సైజ్ ఎస్టిమేషన్ (పీఎంపీఎస్‌ఈ) విడుదల చేసిన నివేదిక ప్రకారం.. భారతదేశంలో మహిళా సెక్స్ వర్కర్ల సంఖ్య 9,95,499 గా ఉందని అంచనా.

ఈ జాబితాలో 15.4 శాతం సెక్స్ వర్కర్లతో కర్ణాటక మొదటి స్థానంలో ఉండగా ఆ తర్వాతి స్థానంలో ఆంధ్రప్రదేశ్ (12.0%), మూడో స్థానంలో మహారాష్ట్ర (9.6%), నాలుగో స్థానంలో ఢిల్లీ (8.9%), టాప్ ఫైవ్ లో తెలంగాణ (7.6%) ఉన్నాయి. దేశంలోని మొత్తం మహిళా సెక్స్ వర్కర్లలో 53% మంది ఈ ఐదు రాష్ట్రాల్లోనే ఉన్నట్లు పీఎంపీఎస్‌ఈ నివేదిక పేర్కొంది.

ఇక, రెడ్ లైట్ హాట్‌స్పాట్‌లలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. సాంద్రత పరంగా ఒక్కో హాట్‌స్పాట్‌లో సగటున 38 మంది సెక్స్ వర్కర్లు ఉన్నారని తెలిపింది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉందని పేర్కొంది.

## దమ్ముంటే నన్ను బీజేపీ నుండి సస్పెండ్ చేయండి -బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు!



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 03

బీజేపీలో దొంగలంతా ఒకటయ్యారు.. నన్ను సస్పెండ్ చేస్తే అందరి బాగోతాలు బయటపెడతా అంటూ కీలక వ్యాఖ్యలు చేసిన రాజసింగ్ పట్ల క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అతనికి నోటీసులు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించుకుందని ప్రచారం జరుగుతున్న సమయంలో తీవ్ర విమర్శలు చేసిన రాజాసింగ్‌లి నోటీసులు ఇవ్వడం కాదు దమ్ముంటే పార్టీ నుండి సస్పెండ్ చేయండి, అప్పుడు ఎవరు పార్టీకి నష్టం చేస్తున్నారో బయటపెడతా అంటూ వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్‌లి ఇంటి దొంగలంతా ఒకటై బీజేపీని బీఆర్ఎస్ నాయకులకు తాకట్టు పెడుతున్నారని, కొంచెం ఎక్కువ ప్యాకేజ్ ఇస్తే పార్టీని బీఆర్ఎస్ కు తాకట్టు పెడతారని ఆరోపించిన రాజాసింగ్

## పోలీస్ స్టేషన్లో ఉన్న నిందితుడి పై బ్లేడుతో దాడి

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్3



ఆకివీడుకు చెందిన 8 ఏళ్ల బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన షేక్ మీరా సాహెబ్ పై బాలిక మేనమామ సత్యవాడ కిరణ్ బ్లేడుతో దాడి. నిందితుడిని ఆకివీడు పోలీసులు స్టేషన్లో ఉంచగా.. బాలిక బంధువులు భారీగా అక్కడకు చేరుకున్నారు. ఈ సమయంలో బాలిక మేనమామ సత్యవాడ కిరణ్ ఒక్కసారిగా పోలీస్ స్టేషన్లోకి వెళ్లి నిందితుడు మీరా సాహెబ్ పై బ్లేడ్ తో దాడికి దిగి.. ముఖం మీద, పీక మీద ఇష్టం వచ్చినట్టు కోసేసాడు. వెంటనే స్థానిక ప్రజెంట్ ఆస్పత్రికి తరలించిన పోలీసులు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి



జిన్నారం మండలం నివాస్ న్యూస్ జూన్ 3

జిన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి మాడల్ హౌస్ ను ఈరోజు స్థానిక శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి గారు ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది... .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంగారెడ్డి జిల్లా మాజీ వైస్ చైర్మన్ కుంచలా ప్రభాకర్ గారు జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారు సొల్కపల్లి మాజీ సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి గారు జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ గారు ఉపాధ్యక్షులు కలాలి రాజు గౌడ్ గారు మరియు ఎంపీడీవో ఎమ్మార్వో మరియు అధికారులు నాయకులు గ్రామప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## లబ్ధిదారులకు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్.చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.ఊట్కూరు మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరి 9 నెలలకు ఒకసారి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఇవ్వకుండా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు ఈ 18 నెలల్లోని ఒక్క ఒట్టుకూరు మండలానికి సీఎం సహాయనిధి ద్వారా 90 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అన్నారు ఇటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిజం సాగర్ లో ముగ్గురు యువకులు గల్లంతు ఒకరి మృతదేహం లభ్యం



కామారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 3

నిజంసాగర్లో ముగ్గురు యువకులు గల్లంతు.ఒకరి మృతదేహం లభ్యం కామారెడ్డి జిల్లాలోని నిజంసాగర్ బ్యాక్ వాటర్లో ఈతకు వెళ్లి గల్లంతైన ముగ్గురు వ్యక్తులు ఎల్లారెడ్డికి చెందిన మధుకర్ గౌడ్, తిమ్మారెడ్డికి చెందిన నవీన్, సోమర్ పేట్ కు చెందిన హర్ష అనే ముగ్గురు వ్యక్తులు ఈతకు వెళ్లి గల్లంతు అవ్వగా, లభించిన మధుకర్ గౌడ్ మృతదేహం ఘటనా స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల సహాయంతో మిగిలిన ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులు

## తెలంగాణలో రేషన్ షాపుల ముందు పడిగాపులు కాస్తున్న ప్రజలు



రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 3

గంటల తరబడి క్యూలో నిలబడలేక సంచులు, చెప్పులు పెడుతున్న ప్రజలు ఒక వ్యక్తికి రేషన్ ఇచ్చేందుకు దాదాపు 30 నుండి 45 నిమిషాల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడంతో ఉదయం 6 గంటల నుండే క్యూలో నిల్చొని, సర్వర్ ప్రాబ్లం ఉండడంతో గంటల తరబడి క్యూ లైన్లో ఇబ్బంది పడుతున్న ప్రజలు రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉదయం 6 గంటల నుండి రేషన్ కోసం లైన్లో వేచి ఉన్న ప్రజలు ఎందుకు ఆలస్యమవుతుందని రేషన్ డీలర్ ను నిలదీయగా, సర్వర్ ప్రాబ్లం ఉందని సాంకేతిక నిపుణులు వచ్చి సరి చేసేవరకు ఏం చేయలేమని సమాధానం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు గత మూడు రోజులుగా కూలి పనులు, ఉద్యోగాలు మానుకొని లైన్లో నిలుచుంటున్నామని, మూడు రోజులుగా సర్వర్ ప్రాబ్లం అనే చెప్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చేముందు సాంకేతిక లోపాలను సరిచేసుకోవడం తెలియదా అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ప్రజలు ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే రేషన్ ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు

## మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కంప్యూటర్ టీచర్



వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 3

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్రెయిన్ ట్రీ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ లో కంప్యూటర్ కోర్సు నేర్చుకునేందుకు వచ్చిన బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కంప్యూటర్ టీచర్ నవాజ్ నవాజ్ కు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన కుటుంబ సభ్యులు గతంలో కూడా ఈ ఇన్స్టిట్యూట్లో ఇలాంటి ఘటనలు జరిగాయని నవాజ్ పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన కుటుంబ సభ్యులు

## గంజాయి నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి రూ.2.50 లక్షలు వసూలు చేసిన ఎస్ఐ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3

ఇటీవల నగర శివారులో గంజాయి విక్రయిస్తూ హైదరాబద్ నార్కోటిక్స్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్‌కు పట్టుబడ్డ ముగ్గురు యువకులు సాధారణంగా గంజాయి కేసులో పట్టుబడ్డ నిందితులను విచారణ అనంతరం నోటీసులు ఇచ్చి పంపించాల్సినప్పటికీ, బెయిల్ రావడం కష్టమని తన పోలీస్ స్టేషన్‌కు కేసు బదిలీ చేసుకొని స్టేషన్ బెయిల్ ఇప్పిస్తానని నిందితుల తల్లిదండ్రులకు చెప్పిన ఇతర పోలీస్ స్టేషన్‌కు చెందిన ఒక ఎస్ఐ కేసు తన స్టేషన్‌కు బదిలీ అయ్యాక నిందితుల వద్ద రూ. 2.50 లక్షలు తీసుకొని స్టేషన్ బెయిల్ ఇచ్చిన ఎస్ఐ ఈ విషయం బయటికి రావడంతో స్టేషన్ బెయిల్ కోసం డబ్బులు తీసుకోవడం ఏంటని, నగర శివారులో నమోదైన కేసును నగరం మధ్యలో ఉన్న తన స్టేషన్‌కు ఎలా బదిలీ చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నతాధికారులు సదరు ఎస్ఐ పట్ల విచారణ జరపగా, గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఉన్నట్టు గుర్తించిన అధికారులు.

## మొదటి పేజీ తరువాయి

## విపత్తు నిర్వహణకు స్పేస్ టెక్నాలజీ సాయం సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం

తయారు చేసేందుకు టెక్ అప్రెంటీస్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా నాస్కామ్ ను సీఎం కోరారు. ఆంధ్రప్రదేశ్ లో లక్ష మంది టెక్ అప్రెంటిస్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించటం ద్వారా ఐటీ కంపెనీలకు అవసరమైన మానవ వనరులను అందించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

విశాఖ, తిరుపతిలలో ఏఐ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్స్

విశాఖ, తిరుపతిలో జిల్లా స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్ ఏర్పాటుకు నాస్కామ్ ప్రతిపాదన చేసింది. భూ సంబంధిత అంశాలు, వైద్యారోగ్యం, విద్యా రంగాల్లో ఓపెన్ ఏఐ ల్యాబ్ లు ఏర్పాటు చేసి పౌరసేవల్ని అందించొచ్చని వెల్లడించింది. బిల్డ్ ఇండియా ఇన్నోవేషన్ పైప్ లైన్ కార్యక్రమాన్ని బలోపేతం చేసేలా ఏపీలో గ్రామీణ టెక్ సొల్యూషన్స్ కు అవకాశం ఉందని నాస్కామ్ వివరించింది. వ్యవసాయం, వైద్యారోగ్యం, వాతావరణం ఇతర అంశాల్లో ఏఐ సాంకేతికతతో వందకు పైగా గ్రామీణ స్టార్టప్స్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు నాస్కామ్ ప్రతినిధులు సీఎంకు వివరించారు.

## టాటా మోటార్స్ కొత్త ఎలక్ట్రిక్ కారు.. డీటెయిల్స్ ఇవిగో!

**టాటా మోటార్స్ నుంచి మార్కెట్లోకి కొత్త హారియర్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ**
**ప్రారంభ ధర రూ. 21.49 లక్షలు (ఎక్స్-షోరూమ్)**
**ఒక్కసారి ఛార్జ్ చేస్తే గరిష్టంగా 627 కిలోమీటర్ల ప్రయాణం**
**టాటా లైనప్‌లో ఆల్-వీల్ డ్రైవ్ ఆప్షన్‌తో వస్తున్న ఏకైక మోడల్**
**జూలై 2, 2025 నుంచి అధికారికంగా బుకింగ్స్ మొదలు**
**అధునాతన ఫీచర్లు, 540-డిగ్రీ కెమెరా ప్రత్యేక ఆకర్షణ**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3




భారతీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహన శ్రేణిని మరింత విస్తరిస్తూ, ఎంతగానో ఎదురుచూస్తున్న హారియర్ ఈవీని మార్కెట్లోకి విడుదల చేసింది. కంపెనీకి చెందిన ఆరు ఎలక్ట్రిక్ మోడళ్ల సరసన ఇది ఫ్లాగ్‌షిప్ ఎస్‌యూవీగా నిలవనుంది. రూ. 21.49 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో వస్తున్న ఈ సరికొత్త ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కోసం బుకింగ్స్ జూలై 2, 2025 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో, హారియర్ ఈవీ ప్రత్యేకతలు, ఫీచర్లపై ఓ లుక్కేద్దాం.

ప్లాట్‌ఫామ్, డ్రైవ్‌ట్రెయిన్ మరియు డిజైన్

టాటా హారియర్ ఈవీని కంపెనీకి చెందిన అధునాతన యాక్టి.ఈవీ (Acti.ev) ప్లాట్‌ఫామ్ ఆధారంగా నిర్మించారు. ఇది రియర్-వీల్-డ్రైవ్ మరియు ఆల్-వీల్-డ్రైవ్ కాన్ఫిగరేషన్లలో లభ్యం కానుంది. విశేషమేమిటంటే, టాటా మోటార్స్ మొత్తం పోర్ట్‌ఫోలియోలో (ఇంటర్నల్ కంబషన్ ఇంజన్ - ఐసీఈ మోడళ్లతో సహా) ఆల్-వీల్ డ్రైవ్ సామర్థ్యంతో వస్తున్న ఏకైక మోడల్ ఈ హారియర్ ఈవీనే కావడం గమనార్హం.

డిజైన్ పరంగా చూస్తే, హారియర్ ఈవీ సాధారణ ఐసీఈ హారియర్ రూపురేఖలనే పోలి ఉంటుంది. అయితే, ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేకమైన మార్పులు చేశారు. ఇందులో పూర్తిగా మూసివున్న గ్రిల్, కొత్తగా తీర్చిదిద్దిన బంపర్లు, ఏరోడైనమిక్స్‌కు అనుకూలంగా ఉండే అల్లాయ్ వీల్స్, మరియు 'ఈవీ' బ్యాడ్జింగ్‌లు ఉన్నాయి. ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ప్రిస్టైన్ వైట్, నైనిటాల్ నాక్టర్న్, ఎంపవర్డ్ ఆక్సైడ్, మరియు ప్యూర్ గ్రే అనే నాలుగు ఆకర్షణీయమైన రంగుల్లో అందుబాటులో ఉంటుంది.

హారియర్ ఈవీ రెండు బ్యాటరీ ప్యాక్ ఆప్షన్లతో వస్తోంది. మొదటిది 65 కిలోవాట్ అవర్ యూనిట్, ఇది రియర్ యాక్సిల్‌పై అమర్చిన సింగిల్ మోటార్‌కు శక్తినిస్తుంది. రెండవది పెద్దదైన 75 kWh బ్యాటరీ ప్యాక్. ఇది డ్యూయల్ మోటార్ సెటప్‌తో (ప్రతి యాక్సిల్‌పై ఒకటి) ఆల్-వీల్ డ్రైవ్ ఫంక్షనాలిటీ కోసం అందించారు.

పనితీరు విషయానికొస్తే, ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ గరిష్టంగా 396 హార్స్‌పవర్ శక్తిని, 504 న్యూటన్ మీటర్ల టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. కేవలం 6.3 సెకన్లలోనే గంటకు 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని కంపెనీ పేర్కొంది. ఇక రేంజ్ విషయానికొస్తే, టాప్-స్పెక్ వేరియంట్ ఒక్కసారి పూర్తి ఛార్జింగ్‌తో ఎంఐడిసి సర్టిఫైడ్ 627 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుందని, ఇది కొనుగోలుదారులలో రేంజ్ ఆందోళనను తొలగిస్తుందని టాటా మోటార్స్ తెలిపింది.

అధునాతన ఫీచర్లు

హారియర్ ఈవీలో ఫీచర్ల జాబితా కూడా ఆకట్టుకునేలా ఉంది. డాష్‌బోర్డులో భారీ 14.5-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ప్రధాన ఆకర్షణ కాగా, దీనికి తోడుగా 12.25-అంగుళాల పూర్తి డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. ఈ ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్ కోసం శాంసంగ్ నియో క్యూఎల్ఈడీ స్క్రీన్‌ను ఉపయోగించినట్లు, మెరుగైన పిక్చర్ క్వాలిటీ అందించడంలో పరిశ్రమలోనే ఇది మొదటిదని కంపెనీ చెబుతోంది.


ఇతర ముఖ్యమైన ఫీచర్లలో వెంటిలేటెడ్ మరియు పవర్డ్ ఫ్రంట్ సీట్లు, పనోరమిక్ సన్‌రూఫ్, ఇల్యూమినేటెడ్ స్టీరింగ్ వీల్, డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, వెహికల్-టు-లోడ్ మరియు వెహికల్-టు-వెహికల్ ఫంక్షనాలిటీలు, డాల్బీ అట్మాస్ 5.1తో కూడిన జేబీఎల్ సౌండ్ సిస్టమ్, నాలుగు డ్రైవ్ మోడ్‌లు, ఆరు టెర్రైన్ మోడ్‌లు ఉన్నాయి.

భద్రత మరియు ఇతర సాంకేతికతలు

భద్రత విషయంలో కూడా హారియర్ ఈవీ ఉన్నత ప్రమాణాలను పాటిస్తోంది. ఇందులో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, లెవెల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ , 360-డిగ్రీ కెమెరా, అంతర్నిర్మిత డాష్‌క్యామ్ వంటివి ఉన్నాయి. ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్స్, ఛార్జింగ్ స్టేషన్లలో డిజిటల్ చెల్లింపుల కోసం డ్రైవ్‌పే ఇంటిగ్రేషన్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి.

ఈ కారులో మరో ప్రత్యేకమైన ఫీచర్ 540-డిగ్రీ కెమెరా సిస్టమ్. ఇది 360-డిగ్రీల వ్యూనే కాకుండా, కారు కింద భాగాన్ని కూడా డ్రైవర్లు చూడటానికి వీలు కల్పిస్తుంది. టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహన విభాగంలో హారియర్ ఈవీ ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి రెవెన్యూ పరిధిలోని 141 సర్వే నెంబర్లు అక్రమార్కుల తిష్ట....







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 03 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి రెవెన్యూ పరిధిలోని 141 సర్వే నెంబర్లు అక్రమార్కుల తిష్ట. 1990లో లేఅవుట్ అయిన క్రమంలో ఎయిర్ ఫోర్స్ ఆర్మీలో పనిచేసే ఉద్యోగులంతా 150 ప్లాట్స్ ఖరీదు చేశారు. వీరు వృత్తి రీత్యా అనేక ప్రాంతాలు తీరగడం వల్ల 1997లో వచ్చి ప్లాట్లు చూసుకునేసరికి ఎమ్మార్వో ఆదేశాలతో గేటెడ్ కమిటీగా ఉన్న ప్లాట్లను లేఔట్ ను బై నెంబర్ వేసి రీ లేఅవుట్ చేసి ఇతరులకు ప్లాట్లు అమ్మడంతో గతంలో ప్లాట్ కొన్న 150 మంది రోడ్డున పడే పరిస్థితి ఉందని కీసర ఎమ్మార్వోకి ఆర్డిఓ కి మరియు కలెక్టర్కి ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయమై 141 సర్వే నెంబర్లు రిజిస్ట్రేషన్ చేయకూడదని స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదంటూ బాధితులు ఆరోపిస్తున్నారు.



1997లో హైకోర్టులో కేసు ఉన్న రాంపల్లి గ్రామపంచాయతీ 141 సర్వే నెంబర్లు అక్రమ అనుమతులు పొంది కొంతమంది ఇంకా గ్రామపంచాయతీ పర్మిషన్ తోనే గృనిర్మానాలు చేయడం మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని వాళ్ళు మీడియాతో వాపోయారు.....

## 'కాకాణి' బెయిల్ పిటిషన్‌పై విచారణ 5కు వాయిదా

నెల్లూరు ప్రతినిధి : మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణను ఈ నెల 5వ తేదీకి వాయిదా వేశారు. బెయిల్ కోసం నెల్లూరు 5వ మేజిస్ట్రేట్ జిల్లా కోర్టులో మంగళవారం కాకాణి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ వాదనలకు ఈ నెల 5కు వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి సుమ ప్రకటించారు. మైనింగ్ కేసులో కాకాణిని విచారించడానికి మూడు రోజులు జ్యుడిషియల్ కస్టడికి ఇవ్వాలని ప్రభుత్వం తరఫున న్యాయవాది పిటిషన్ వేశారు. దీనిపై కాకాణి తరఫున న్యాయవాదులు, పిపి మధ్య వాదనలు జరిగాయి.

## రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 3

పోర్టుల ఆపరేషన్-మెయింటెనెన్స్‌పైనా అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో 2026 నాటికి మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ గేట్ వే పోర్టులతో పాటూ, జువ్వలపాలెం దిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలను పూర్తిచేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసు పై కీలక అప్డేట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3

క్వార్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీస్ కస్టడీ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. కస్టడీ పిటిషన్, అలాగే బెయిల్ పిటిషన్‌పై ఈనెల 5న (గురువారం) న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది. కాకాణిని కస్టడీలోకి తీసుకుంటే కేసులో పూర్తి వివరాలు తెలుస్తాయని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ తెలిపారు. కేసులో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు కాకాణిని(మాజీ మినిస్టర్ కాకాని) కస్టడీకి తీసుకుంటే లోతైన సమాచారం సేకరించవచ్చున్నారు. కోర్టులో ఇరుపక్షాల వాదనలు న్యాయమూర్తి విన్నారని పోలీస్ కస్టడీకి ఇస్తారన్న నమ్మకం ఉందని డీ.ఎస్.పి శ్రీనివాస్ చెప్పారు.

## కాళేశ్వరం కమిషన్ నోటీసులపై ఇంద్ర పార్క్ లో ధర్నాకు పిలుపు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3

కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులపై తెలంగాణ జాగృతి ఇందిరాపార్కులో మహాధర్నాకు పిలుపు ఇచ్చింది. రేపు ఉదయం 10 నుంచి 1 గంట వరకు జాగృతి మహాధర్నా జరగనుంది. నోటీసులు కుట్రపూరితంగా ఇచ్చినవని, కాంగ్రెస్ ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు.

## రాయికల్‌లో ఏసీబీకి చిక్కిన ఇంచార్జి తహసీల్దార్ గణేష్.




జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 3

రూ.10 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డ ఇన్‌ఛార్జీ తహీసల్దారు గణేశ్ సింగరరావు పేటఓ రైతుకి చెందిన భూమి రిజిష్టేషన్ కోసం రూ.15 వేలు డిమాండు చేయగా 10 తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఇంచార్జి తహసీల్దారు గణేష్

## సీఎం చంద్రబాబుపై జగన్ సంచలన వ్యాఖ్యలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 3

కేసులు ఉంటే నడిరోడ్డుపై కొట్టేస్తారా..? మరి 24 కేసులు ఉన్న చంద్రబాబును కూడా నడిరోడ్డుపై తన్నడం కరెక్టేనా..? కేసులు తేల్చాల్సిందే కోర్టులే కానీ పోలీసులు కాదు పోలీసులకు కొట్టడం, షేమింగ్ చేసే హక్కు లేదు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

## తెలంగాణ వర్షాకాల సన్నద్ధత సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3

తెలంగాణ : వర్షాకాల సన్నద్ధత.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు తెలంగాణలో వర్షాకాల సన్నద్ధతకు సంబంధించి అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వర్షాలు, వరదలకు సంబంధించి ఐ సి సిసి నుంచి మానిటరింగ్ చేసేలా ఓ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ లో పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జిహెచ్ఎంసి విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. 141 వాటర్ లాగింగ్ పాయింట్లలో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఆరా తీశారు.


## పెద్దపల్లిఅనుమతులులేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 3

ఎలాంటి అనుమతులు లేకుండా ప్రారంభించిన లక్ష్ ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి మాధవి, జిల్లా కలెక్టర్ కు ఏబివిపి ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. విద్యాశాఖ నుండి అనుమతులు పొందని పాఠశాల విస్తృత ప్రచారం చేయడం పెద్దపల్లిలో చర్చనీయాంశమైందని, విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా రెండు పేర్లతో పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్లు చేస్తున్నారని ఆరోపించారు.

## తెలంగాణలో కరోనా.. అప్రమత్తమైన ప్రభుత్వం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3

తెలంగాణలో 4 కరోనా కేసులు నమోదైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్ర స్థాయితో పాటు జిల్లాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ రవీందర్ తెలిపారు. కరోనాను ఎదుర్కోవడంపై అన్ని జిల్లాల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం కరోనా పాండమిక్ నుంచి ఎండమిక్ దశలో ఉందన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని చెప్పారు.

# అమృత్ పథకంలో భారీ స్థాయిలో అవినీతి

### జర్నలిస్ట్ ల ముసుగులో అమృత్ పైలాన్ విధ్వంసం -వాస్తవాలు తెలియజేయడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత
### ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఏడాదిలోనే అభివృద్ధి పథంలో కావలి
### గత ఐదేళ్ల విధ్వంసక పరిపాలన పై మండిపడ్డ కావలి ఎమ్మెల్యే

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 3





కావలి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రవేశపెట్టిన అమృత్ పథకం పనుల్లో భారీ అవినీతి చోటు చేసుకుందని, కోట్ల రూపాయలు దిగమింగారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. జూన్ 4వ తేదికి ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం అవుతున్న సందర్భంగా మంగళవారం ఆయన వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పుర ప్రముఖులు, వివిధ వర్గాల వారికి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, గత ఐదేళ్ల కాలంలో జరిగిన విధ్వంసం పై కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. అమృత్ పథకం పైలాన్ కూల్చబోతున్నారన్న సమాచారం ఉందని, కూల్చవద్దని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, అప్పటి డిఎస్పీ, కమిషనర్, తహసీల్దార్ లకు ఏప్రిల్ 10, 2020 న జర్నలిస్ట్ లు అందజేసిన లేఖను, అదే రోజు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జూన్ 12వ తేదీన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తానని తెలిపిన వీడియో, 11వ తేదీ రాత్రి జరిగిన విధ్వంసం, మందాడి చెరువులో వాటి శిదిలాల వీడియోను ఈ సందర్భంగా బహిర్గతం చేశారు. పైలాన్ స్థలంలో ప్రెస్ క్లబ్ వద్దని జర్నలిస్టు వారించినా మాజీ ఎమ్మెల్యే పెడ చెవిన పెట్టారని, 11వ అర్ధరాత్రి కూల్చి, 12వ తేదీ ఆ స్థలంలో శంకుస్థాపనకు రావడం కూడా జరిగిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి తెలిపిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పైలాన్ లో జరిగిన అవినీతి కనబడకుండా ఉండటానికి, జర్నలిస్ట్ లు అడ్డు పెట్టుకొని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానని వారి నమ్మించి వారిని మోసం చేయడం జరిగిందన్నారు. ఈ కూల్చివేత విషయంలో జర్నలిస్ట్ లు మౌనంగా ఉండటంతో అప్పట్లో ఏ పేపర్, టివి లలో ఈ వార్త వెంటనే రాలేదని తెలిపారు. ప్రభుత్వ ఆస్థి అయిన పైలాన్ ధ్వంసం అయితే ఆ పైలాన్ ని ఆఫ్టాల్ అంటూ ప్రతాప్ రెడ్డి మాట్లాడాటం దుర్మార్గం అన్నారు. రూ.57.92 కోట్లతో అమృత్ పథకం టెండర్లను కేఎస్ఎల్ఆర్ కంపెనీ దక్కించుకుందని, ట్యాంకులు మాత్రమే కట్టారని, 160 కిలోమీటర్ల పైప్ లైన్లకు గాను 83 కీమీ పైప్ లైన్ వేయకుండా రూ.13 కోట్లు దోచుకున్నారని, ఈ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయో నిజం బయటకు రావాలన్నారు. పైప్ లైన్ వేయకుండా తాగునీటి కొరత సృష్టించడం ద్వారా గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లు నీటి ట్యాంకర్ల తో రూ.9.55 కోట్ల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. పనులు జరగకపోవడం వలన అమృత్ పథకం క్రింద ప్రజల నుండి వసూలు కావలసిన నీటి పన్ను 4.51కోట్లు కోల్పోవలసి వచ్చిందన్నారు. దీని వలన రూ.27 కోట్ల తాగునీటి బారం మున్సిపాలిటీపై పడిందన్నారు. అమృత్ పథకానికి మున్సిపాలిటీ రూ.51.92 కోట్ల రుణాలు తెచ్చిందని, అసలు తీర్చకపోగా ఇప్పటికీ వడ్డీ చెల్లిస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు రాలేదని తెలిపారు. కావలి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగితే కౌన్సిల్ కు అన్నీ తెలుస్తాయని, ఎన్నికలు జరగకుండా చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి దన్నారు. ప్రెస్ క్లబ్ కోసం అమృత్ పైలాన్ ధ్వంసం చేసిన ప్రతాప్ కుమార్ రెడ్డి ఐదేళ్లలో పైలాన్ ఎందుకు కట్టించలేక పోయాడని ప్రశ్నించారు. ఇదే అమృత్ పైలాన్ ను నా సొంత నిధులతో శంకుస్థాపన చేసి నిర్మిస్తాని తెలిపారు. 94 శాతం అమృత్ పథకం పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారని, కానీ పనులు మాత్రం చేయలేదని, దోషులను శిక్షించేందుకు విజిలెన్స్ కమిటీ వేద్దామా? అని ప్రజలను ప్రశ్నించారు. నీటి శుద్ధి ప్లాంట్ 84 శాతం పూర్తి చేశారని చెబుతున్నా పనులు చేయలేదని, ఇక్కడా డబ్బులు దోచేశారని తెలిపారు. ఉదయగిరి రోడ్డులోని జాతీయ రహదారిపై మున్సిపాలిటీ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి వచ్చే పైప్ లైన్ ధ్వంసం చేశారని, దీని విలువ 7.40 కోట్లు అని, ఎలాంటి నష్ట పరిహారం జాతీయ రహదారి సంస్థ నుండి రాబట్ట కుండా కాంట్రాక్టర్లతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కుమ్మక్కు అయ్యాడని మండిపడ్డారు. దానిని ప్రస్తుతం రికవరీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఒక్క తాగునీటి పథకం లోనే రూ.35 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలోదూసుకెళ్తుందని తెలిపారు. ఏడాది లో జరిగిన అభివృద్ధి ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. దగదర్తి మండలంలోని కౌరుగుంట నుండి కావలి రూరల్ మండలంలోని లక్ష్మీపురం వరకు గల రైల్వే గేట్ల వద్ద ఆర్వోబి, ఆర్ యుబి ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, పలు చోట్ల రైల్వే బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూ. 13.48 కోట్లతో కావలి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే అమృత్ 2.0 కు రూ.15.26 కోట్లు, యుఐడిఎఫ్ నిధులు 22.8 కోట్లతో పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. కావలి లో చిరు వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేందుకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో 360 షాపులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల షాపులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నూతన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని, టౌన్ హాల్ నిర్మాణానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రతి ఇంటి నుండి 100 శాతం చెత్తను సేకరిస్తున్నామని, బిన్ ఫ్రీ సిటీగా మారుస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా మరమ్మత్తులకు నోచుకోని ఉదయగిరి బ్రిడ్జికి మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అనేక చోట్ల సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, భాష్యం స్కూల్ నుండి మున్సిపల్ ప్లాట్స్ వరకు 27.5 కోట్లతో జాతీయ రహదారిని విస్తరిస్తున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన కావలి - తుమ్మలపెంట రోడ్డు, దగదర్తి - బుచ్చి రోడ్డులకు మోక్షం కలిగిస్తూ కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు చేయిస్తున్నామని, త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కావలి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన మాగుంట పార్వతమ్మను స్మరించుకుంటూ కావలి ట్రంకు రోడ్డుకు మాగుంట పార్వతమ్మ రోడ్డుగా ప్రభుత్వం తో జీవో జారీ చేయించడం జరిగిందన్నారు. 58.82 కోట్లతో ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో రోడ్ల పనులు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు సాగునీరు అందించే డిఆర్, డిఎం ఛానల్ పనులు శర వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మెట్ట ప్రాంతానికి కూడా రెండో పంటకు నీరు అందించడం జరిగిందని తెలిపారు. రూ.48.48 కోట్లతో పంచాయతీ రాజ్ పనులు చేస్తూ ఉన్నామని తెలిపారు. జల జీవన్ మిషన్ తో గ్రామాల్లో ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్నామని, కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రూ. 24 కోట్లతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఏరియా హాస్పిటల్ లో సౌకర్యాల కల్పన కోసం రూ.44 లక్షల ఎంపీ నిధులతో పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. రైతు బజార్ ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడానికి రూ.38 లక్షలతో పనులను చేపట్టినట్లు తెలిపారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, కావలిని కాపు కాస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# వేములవాడ దేవస్థానంలో ఆగని కోడెల మరణాలు

### 5 రోజుల్లో 26 కోడెలు మృతి
### రాజన్న గోశాలలో మరో మూడు కోడెలు మృతి



రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస న్యూస్ జూన్ 3

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో మరో మూడు కోడెలు మృత్యువాత గోశాలలో మరో 16 కోడెలు అనారోగ్యంతో ఉన్నాయని, వాటిలో 6 కోడెల పరిస్థితి విషమంగా ఉందని తెలిపిన పశు సంవర్ధక శాఖ అధికారులు

# మా అబ్బాయి పెళ్లికి రండి చంద్రబాబుని ఆహ్వానించిన నాగార్జున

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ప్రత్యేకంగా భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం చోటు చేసుకుంది. తన కుమారుడు, యువ హీరో అక్కినేని అఖిల్ వివాహానికి హాజరుకావాల్సిందిగా తన చిన్న కొడుకు అఖిల్ వివాహానికి రావాల్సిందిగా చంద్రబాబును స్వయంగా ఆహ్వానించి వివాహ పత్రిక అందజేశారు. వ్యక్తిగతంగా ఆహ్వానం పలికేందుకు వచ్చిన నాగార్జునను ముఖ్యమంత్రి ఆత్మీయంగా స్వాగతించారు. ఇద్దరూ ఒకింత సమయం పాటు ముచ్చటించుకున్నారు. అఖిల్ వివాహ వేడుకకు సంబంధించిన వివరాలు, కుటుంబంలో నెలకొన్న ఆనందోత్సవ వాతావరణాన్ని నాగార్జున ముఖ్యమంత్రితో పంచుకున్నట్లు సమాచారం.

అక్కినేని కుటుంబంలో పెళ్లి సందడి

అక్కినేని కుటుంబంలో పెళ్లి సంబరాలు మొదలయ్యాయి. అఖిల్ వివాహం ఈ నెల 6వ తేదీన అత్యంత వైభవంగా జరగనుంది. హైదరాబాద్‌లో ఓ ప్రముఖ లగ్జరీ వేదికను వివాహానికి ఎంచుకున్నట్లు తెలుస్తోంది. టాలీవుడ్ సినీ కుటుంబాలలో అత్యంత ప్రాచుర్యం పొందిన అక్కినేని కుటుంబం నుంచి ఒకరికి వివాహం అంటే, అది అభిమానులు, సినీ ప్రముఖుల మధ్య పెద్ద సంబరంగా మారుతుంది. ఇప్పటికే వివాహానికి సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ప్రముఖులను స్వయంగా కలిసి ఆహ్వానించడం ద్వారా నాగార్జున తన అభిమానం, స్నేహాన్ని చాటుతున్నారు. గత కొన్ని రోజులుగా ఆయన రాజకీయ, సినీ, వ్యాపార రంగ ప్రముఖులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేస్తూ, అఖిల్ వివాహాన్ని ఓ సామూహిక ఉత్సవంగా మార్చేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నారు.

సీఎం-నటుడి మధ్య సాన్నిహిత్యం

నాగార్జున – చంద్రబాబు మధ్య సుదీర్ఘకాలం నుంచి సాన్నిహిత్యం కొనసాగుతోంది. అభివృద్ధి, సినీ రంగ ప్రోత్సాహం వంటి అంశాలపై ఇరువురు గతంలోనూ పలుమార్లు చర్చించుకున్నారు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా తిరిగి పదవిలోకి వచ్చిన చంద్రబాబును మొదటిసారిగా నాగార్జున కలవడం విశేషం.

ఇది కేవలం వివాహ ఆహ్వాన సమావేశం మాత్రమే కాకుండా, ఇద్దరి మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే సందర్భంగా కూడా భావించవచ్చు.



సమావేశంలో ఒకింత రాజకీయ అంశాలు, రాష్ట్ర అభివృద్ధిపై కూడా చర్చ జరిగిందన్న వార్తలు వినిపిస్తున్నాయి.

అఖిల్ వివాహ వేడుక – సెలబ్రిటీ హంగు

అఖిల్ వివాహానికి సినీ, రాజకీయ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. బాలీవుడ్, టాలీవుడ్ నుంచి స్టార్ హీరోలు, దర్శక నిర్మాతలు ఈ వేడుకలో సందడి చేయనున్నారు. నాగార్జున ఇప్పటికే పలువురు ప్రముఖులను కలిసి ఆహ్వానించారు. ఈ జాబితాలో సీఎం చంద్రబాబు చేరడం, వేడుకకు మరింత ప్రాధాన్యం చేకూర్చనుంది. అఖిల్ వివాహం నిశ్చితార్థం దశ నుంచే అభిమానుల్లో ఆసక్తి కలిగించింది. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాగార్జున తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహ ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

# గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా జగన్ ఆత్మహత్యకు పాల్పడ్డారు: రఘురామకృష్ణరాజు

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ఠ అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చిందని దుయ్యబట్టారు. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు.

పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా?. నాడు ఎంపీగా ఉన్నప్పుడు 4 మంచి మాటలు చెప్తే జీర్ణించుకోలేక అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. నేరస్థుల భుజం తట్టే జగన్‌ను చూసి జాలిపడడం తప్ప చేయగలిగింది ఏమీ లేదు. నేరగాళ్లను



వెనకేసుకొచ్చే నాయకుడు దొరకడం వైఎస్సార్సీపీ నేతల అదృష్టం' – రఘురామకృష్ణరాజు, ఏపీ డిప్యూటీ స్పీకర్

గుంటూరు జిల్లా తెనాలిలో మాజీ సీఎం జగన్ పర్యటనపై దళిత, ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి. ఐతా నగర్‌లో రౌడీషీటర్లను పరామర్శించడానికి రావడంపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. జగన్ కాన్వాయ్ వస్తుండగా నల్లబెలూన్లతో దళిత సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టాయి. జగన్‌కు వ్యతిరేకంగా ఆయా సంఘాల నేతలు నినాదాలు చేశారు. అనంతరం మార్కెట్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. తెనాలిలో గంజాయి విక్రయాలు, సామాన్యులపై దాడులు, మహిళలపై వేధింపులు, హింసాత్మక ఘటనలకు పాల్పడిన ముఠా సభ్యులను పరామర్శించేందుకు జగన్ రావడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# మంత్రి నారాయణతో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల చర్చలు అసంపూర్ణం

అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపుదల, ఇతర సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరి నారాయణ, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్, సి అండ్ డిఎంఎ సంపత్ కుమార్ మున్సిపల్ కార్మిక సంఘాలతో జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంపుదల చేయకుండా అన్యాయం చేసిందని, ఎనిమిది, తొమ్మిది పిఆర్‌సిల వరకు మున్సిపల్ కార్మికులందరికీ ఒకే జీతం ఉండేదని, పదవ పి.ఆర్.సిలో అందరికీ సమానంగా వేతనాలు పెంచకుండా అన్యాయం చేశారని అన్నారు. 2013లో ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన జీవో 1615 ప్రకారం మున్సిపల్ కార్మికులందరికీ పిఆర్‌సి జీతాలు, ఐ.ఆర్, డిఎ అమలు చేయాలని, 2018 సమ్మె సందర్భంగా టిడిపి ప్రభుత్వం సమాన పనికి సమాన



వేతనం 2019 జనవరి నుండి అమలు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2019లో కార్మిక శాఖ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల కేటగిరీల వర్గీకరణలో జీవో నెంబర్ 11ను ప్రామాణికంగా తీసుకోలేదని, దానివల్ల తప్పులు దొర్లాయని, అలాగే గత ప్రభుత్వం వేసిన తొమ్మిది మంది అధికారుల కమిటీ ఇచ్చిన నివేదికలో కూడా తప్పులు దొర్లాయని అన్నారు. జీవో నెంబర్ 11 ప్రకారం స్కిల్డ్, సెమీ స్కిల్డ్ కు ఇచ్చిన నిర్వచనం ప్రకారం వేతనాలు పెంచాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం పెట్టిన ఆరు పారామీటర్స్ వల్ల ఎవరికీ సంక్షేమ పథకాలు వర్తించవని, మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తించేందుకు ప్రత్యేక జీవో ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని అన్నారు. మున్సిపల్ కార్మికులకు 60 సంవత్సరాలకే రిటైర్మెంట్ చేస్తున్నారని, ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వట్లేదని చెప్పారు. రిటైర్మెంట్ చేసిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

# 9న సీమ జిల్లాల్లో షర్మిల పర్యటన ప్రారంభం

## స్థానిక ఎన్నికలకు సన్నాహం
## చిత్తూరులో తొలి సమావేశం
## 7చోట్ల జిల్లా పార్టీ సమావేశాలు

తిరుపతి,నివాస్ న్యూస్ ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తమ పార్టీని రాబోయే స్థానిక ఎన్నికలకు సన్నద్ధం చేసే లక్ష్యంతో మొదలుపెట్టిన రాష్ట్ర పర్యటనను రాయలసీమ నుంచి ప్రారంభించనున్నారు. ఈనెల 9వ తేదీన చిత్తూరులో మొదలుపెట్టే ఆ పర్యటన అయిదు రోజులపాటు రాయలసీమ జిల్లాల్లో కొనసాగనున్నది. ఆసందర్భంగా రాయలసీమ పరిధిలోని జిల్లాల్లో 7చోట్ల జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశాలు నిర్వహించనున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో 2014, 2019 వరుస ఎన్నికల్లో ఘోర పరాజయాలను చవిచూసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని స్వీకరించిన వైఎస్ షర్మిల 2024 ఎన్నికల్లో కూడా పార్టీని ఓటమి నుంచి కాపాడలేకపోయారు. ఆ ఎన్నికల్లో కడప లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన షర్మిల మూడో స్థానానికి పరిమితం కావాల్సివచ్చింది. అన్నింటికన్నా ముఖ్యంగా దశాబ్దాల తరబడి రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ గత పదేళ్ల మధ్య కాలంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో నామమాత్రపు పోటీకి పరిమితం కావడం ఆ పార్టీ దుస్థితికి అద్దం పడుతుంది. మరోవైపు పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని దీక్షబూనిన షర్మిల 2024 ఎన్నికల అనంతరం గత ఏడాది మధ్యకాలంలో మీడియా ప్రకటనలకు, ఎంపిక చేసుకున్న సమస్యలపై పోరాడేందుకు పరిమితమయ్యారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో జరిగే స్థానిక ఎన్నికలకు పార్టీని సంసిద్ధం చేసే లక్ష్యంతో జిల్లాల స్థాయి సమావేశాలు నిర్వహించడానికి పర్యటించాలని నిర్ణయించారు. ఆమేరకు ఈనెల 9వ తేదీన షర్మిల రాష్ట్ర స్థాయి పర్యటనను రాయలసీమ జిల్లాల నుంచి మొదలు పెట్టనున్నారు. ఖరారైన కార్యక్రమం ప్రకారం ఈనెల 9వ తేదీ సాయంత్రం చిత్తూరులో నిర్వహించే పార్టీ జిల్లా సమావేశంతో షర్మిల పర్యటన మొదలు కానున్నది. 10వ తేదీ ఉదయం అన్నమయ్య జిల్లా రాజంపేట, రాయచోటి, సాయంత్రం సత్యసాయి జిల్లా హిందూపురంలో సమావేశాలు నిర్వహిస్తారు. 11 వతేదీ ఉదయం అనంతపురం జిల్లా కేంద్రంలో, సాయంత్రం కర్నూలు జిల్లా కేంద్రంలో సమావేశాలు నిర్వహిస్తారు. 12వ తేదీ ఉదయం నంద్యాల జిల్లా కేంద్రంలో, సాయంత్రం వైఎస్సార్ కడప




జిల్లా కేంద్రంలో సమావేశాలు నిర్వహిస్తారు. 13వ తేదీ ఉదయం నెల్లూరు జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించి అదేరోజు సాయంత్రం తిరుపతి జిల్లాకు వచ్చి తిరుపతిలో కానీ శ్రీకాళహస్తిలో కానీ నిర్వహించే జిల్లా పార్టీ సమావేశాల్లో పాల్గొంటారు. తరువాత 18వ తేదీన విశాఖపట్నం జిల్లా నుంచి 20వ తేదీన అనకాపల్లి జిల్లా వరకు పర్యటించి ఉత్తరాంధ్ర జిల్లాల సమావేశాల్లో, 25వ తేదీన గుంటూరు జిల్లా నుంచి 30వ తేదీన ఎన్టీఆర్ కృష్ణ జిల్లా వరకు మిగిలిన జిల్లాల సమావేశాల్లో పాల్గొంటారు. ఈ సమావేశాల్లో షర్మిలతో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలైన యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, ఎస్ సి, ఎస్ టి, ఓబీసీ, మైనారిటీ విభాగాల రాష్ట్ర శాఖల అధ్యక్షులు కూడా పాల్గొననున్నారు. ప్రధానంగా ఆయా జిల్లాల్లో పార్టీ స్థితిగతులను అధ్యయనం చేయడం, జిల్లా పార్టీ నాయకుల పనితీరును సమీక్షించడం, జిల్లాల్లోని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచి వచ్చే ఏడాది జరిగే స్థానిక ఎన్నికలకు సిద్ధం చేయడం అనే మౌలిక లక్ష్యాల మేరకే షర్మిల పర్యటన కొనసాగుతుందని తెలుస్తోంది. గత పదేళ్ల రాజకీయ సమీకరణల అనుభవాలతో కునారిల్లిపోయి ఉన్న కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో గాడిలో పెట్టి ముందుగా వచ్చే ఏడాది జరిగే స్థానిక ఎన్నికలకు, తరువాత 2029లో జరిగే సాధారణ ఎన్నికలకు సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో షర్మిల చేపట్టిన తాజా పర్యటన ఎటువంటి ఫలితాలు ఇస్తుందనే విషయం తేలాలంటే వేచిచూడాల్సిందే.

# అక్రమ వలసదారులు వెనక్కి

న్యూఢిల్లీ :నివాస్ న్యూస్ ప్రతినిధి ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పటి నుంచి దేశవ్యాప్తంగా తనిఖీ చేసిన తర్వాత రెండు వేల మందికి పైగా అక్రమ బంగ్లాదేశ్ వలసదారులను భారత అధికారులు వెనక్కి పంపించారు. ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని చెప్పాయి. త్రిపుర, మేఘాలయ, అసోంలోని బంగ్లాదేశ్ సరిహద్దులో ప్రభుత్వ చర్యలు జరుగుతున్నట్టు వెల్లడించాయి. ఇలా వెనక్కి పంపివేయబడినవారిలో గుజరాత్ నుంచే దాదాపు సగం మంది ఉన్నారని వివరించాయి. ఢిల్లీ, హర్యానాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వలసదారులను వెనక్కి పంపారు. మిగిలినవారిని అసోం, మహారాష్ట్ర, రాజస్తాన్‌ల నుంచి తరలించినట్టు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ''ఇది కొనసాగుతున్న ప్రక్రియ. గణనీయమైన ఆర్థిక కార్యకలాపాలు కలిగిన నగరాలు ఉన్న అన్ని రాష్ట్రాలు.. వారి పత్రాలను ధృవీకరించిన తర్వాత అలాంటి అక్రమ వలసదారులను పట్టుకుంటున్నాయి. ఏప్రిల్‌లో పహల్గాం



ఉగ్రదాడి తర్వాత ఈ దిశలో దృష్టిసారించిన ప్రయత్నం ప్రారంభమైంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇది వేగం పుంజుకున్నది. అక్రమ వలసదారులను ఎక్కువ సంఖ్యలో వెనక్కి పంపిన విషయంలో గుజరాత్ మొదటి స్థానంలో ఉన్నది. తర్వాత ఢిల్లీ, హర్యానాలు ఉన్నాయి. రాష్ట్రాలు కూడా సహకరిస్తున్నాయి" అని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. అక్రమ వలసదారులని ఆరోపిస్తూ వివిధ ప్రాంతాల నుంచి ఐఏఎఫ్ విమానాలలో సరిహద్దులకు తరలించి, సరిహద్దు వెంబడి తాత్కాలిక శిబిరాల్లో ఉంచటానికి బీఎస్ఎఫ్‌కు అప్పగిస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. అవసరమైతే వారికి ఆహారం, కొంత బంగ్లాదేశ్ కరెన్సీని అందిస్తారు. కొన్ని గంటల నిర్బంధం తర్వాత వారి దేశంలోకి తిరిగి పంపించబడతారని అధికారిక వర్గాలు వివరించాయి.

# ఈశాన్య రాష్ట్రాల వరదలపై ప్రధాని మోదీ ఆరా- అసోం, సిక్కిం సీఎం లకు ఫోన్- సహాయ, సహకారాలు అందిస్తామని హామీ

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి ఈశాన్య రాష్ట్రాల్లో వరద పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి పెట్టారు. అసోం సీఎం హిమంత బిశ్వశర్మ, సిక్కిం సీఎం ప్రేమ్ సింగ్ తమాంగ్, మణిపూర్ గవర్నర్ అజయ్‌భల్లాలకు ఫోన్ చేసి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వాస్తవానికి ఈశాన్య రాష్ట్రాల్లో వరద ఉద్ధృతి ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటి వరకు అన్ని ఈశాన్య రాష్ట్రాల్లో కలిపి 40 మంది చనిపోగా, దాదాపు 6 లక్షల మందికిపైగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అసోంలో వరద బీభత్సం

నైరుతి రుతుపవనాల ముందస్తు ఆగమనంతో కురుస్తున్న జోరు వర్షాల నుంచి అసోం ఇంకా కోలుకోలేదు. అనేక ప్రాంతాలకు ఇంకా వర్షం ముప్పు ఉందని భారత వాతావరణ విభాగం-ఐఎండీ హెచ్చరించింది. ఇప్పటికే వరద 22 జిల్లాలకు విస్తరించింది. దీనితో దాదాపు 5.3 లక్షల మందిపై వరద ప్రభావం పడింది. ఇప్పటి వరకూ ఆ రాష్ట్రంలో 11 మంది మృతి చెందగా, మరో ఇద్దరు గల్లంతయ్యారు. 22 జిల్లాల్లోని 1,254 గ్రామాలు నీటమునిగినట్లు అధికారులు తెలిపారు. శ్రీభూమి జిల్లాలో అత్యంత దారుణంగా పరిస్థితులు ఉన్నట్లు వివరించారు. 165 వరద సహాయక శిబిరాలు ఏర్పాటు చేసిన అసోం ప్రభుత్వం 31,212 మందిని తరలించింది. మరో 157 కేంద్రాల్లో బాధితులకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేస్తోంది. బ్రహ్మపుత్ర, బరక్, కోపిలి నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. సుబన్‌సిరి, బుర్హిదిహింగ్, ధన్‌సిరి, రుక్ని, ధలేశ్వరి, కటాఖల్, ఖుషియారా నదులు ప్రమాదకర స్థాయిని తాకుతూ ప్రవహిస్తున్నాయని అధికారులు తెలిపారు. వరద ఉద్ధృతికి పలు ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు, ఇళ్లు, విద్యుత్ సరఫరా వ్యవస్థ దెబ్బతిన్నాయి.

మణిపూర్లో విరిగిపడుతున్న కొండ చెరియలు

మణిపూర్‌లో వరద ఉద్ధృతి ఏమాత్రం తగ్గలేదు. ముఖ్యంగా ఇంఫాల్ తూర్పు ప్రాంతం పూర్తిగా నీటిలో మునిగి ఉంది. ఐరిల్ నది మహోగ్రంగా




ప్రవహిస్తున్న నేపథ్యంలో వరద తగ్గుముఖం పట్టడంలేదు. ఇళ్లన్నీ నీటమునిగి ఉన్న నేపథ్యంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలు బాధితులను పడవలపై సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా 47 ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. దాదాపు 3,365 ఇళ్లు దెబ్బతిన్నాయి.

మిజోరంలో విద్యాసంస్థలు బంద్

మిజోరాం వ్యాప్తంగా వర్షాలు, వరదలకు అనేక ప్రాంతాల్లో ఇంకా కొండచరియలు విరిగిపడుతూనే ఉన్నాయి. రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులు 190 ప్రాంతాల్లో దెబ్బతిన్నాయి. 190కిపైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు మిజోరాం రాజధాని ఐజ్వాల్ ఎక్కువ ప్రభావితమైంది. మంగళవారం ఉదయం కూడా జోరు వాన కురిసి అనేక ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో ఐజ్వాల్‌లో వరుసగా నాలుగో రోజూ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.

రంగంలోకి వాయుసేన

వర్షం కారణంగా సిక్కింలో వేర్వేరు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు వాయుసేన రంగంలోకి దిగింది. రెండు ఎంఐ-17 హెలికాప్టర్ల ద్వారా 34 మందిని పాంగ్‌యాంగ్ విమానాశ్రయానికి చేర్చింది.

# పట్టణ ప్రాంతాల్లో చెత్త నిర్వహణకు కొత్త ప్రణాళిక

అమరావతి:నివాస్ న్యూస్ ప్రతినిధి పట్టణ ప్రాంతాల్లో భారంగా మారుతున్న చెత్త సమగ్ర నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించింది. సర్క్యులర్ ఎకానమి పేరుతో ప్రస్తుతం సేకరిస్తున్న చెత్త నుండి తొమ్మిది రకాల వస్తువులను ఆదాయ వనరులుగా గుర్తించింది. అక్కడే చెత్తను నిర్వహించడంతోపాటు సేకరించిన వస్తువులనూ అక్కడికక్కడే కొనుగోలుదారులకు అమ్మే విధంగా ప్రణాళిక సిద్ధం చేసింది. మిగిలిన పొడిచెత్త నుండి విద్యుత్ తయారీకి గుంటూరు, విశాఖపట్నంలో ఉన్న చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు తరలించాలని నిర్ణయించారు. దీనిపెముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ౖ మంగళవారం సమీక్ష చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1000 టన్నులకుపైబడి చెత్త ఉత్పత్తి అవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వస్తున్న చెత్తను కూడా కలిపితే ఇది ఇంకా పెరుగుతుంది. ప్రస్తుతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త నిర్వహణపై దృష్టి సారించారు. సేకరించిన చెత్తను రాష్ట్రంలో 52 పాయింట్లకు తరలించనున్నారు. అక్కడ చెత్త నుండి తొమ్మిది రకాల వసువులను వేరుచేసి వాటిని అమ్మడం ద్వారా సంపద సృష్టి కేంద్రాలుగా మార్చనున్నారు. దీని కొనుగోలుకు సంబంధించి జాతీయ స్థాయిలో పనిచేస్తున్న మెటీరియల్ రీసైకిల్డ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతోనూ చర్చించారు. చెత్త నుండి సేకరించే మెటీరియల్ ఎవరు కొంటారు, ఎవరికి అమ్మాలనే అంశాలపై సంస్థ ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. ప్రస్తుతం నగర ప్రాంతాల్లో సేకరిస్తున్న చెత్త



నుండి ప్లాస్టిక్, గ్లాసు, పేపర్, కార్డ్‌బోర్డు, క్లాత్ వంటి తొమ్మిది రకాల వస్తువులను వేరు చేయనున్నారు. దీనికోసం ప్లాంట్లలో ఆధు నాతన పద్ధతితో యంత్రాలను వినియోగించ నున్నా రు. అక్కడ మానవ వినియోగాన్ని తగ్గించనున్నారు. మిగిలిన చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. దీనికోసం కడప, కర్నూలు, విశాఖపట్నం, గుంటూరులో ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతోపాటు కంపోస్ట్ ఎరువుల తయారీ కూడా చేపట్టనున్నారు. చెత్త సేకరణ ద్వారా వచ్చే ఆహార వ్యర్థాల ద్వారా కంపోస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకో నున్నారు. సేంద్రీయ ఎరువుల ద్వారా పొలాల్లో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది.


డంపింగ్ యార్డులు లేకుండా చర్యలు చెత్త నిర్వహణలో భాగంగా నగర ప్రాంతాల్లో డంపింగ్ యార్డులు ఎత్తేయనున్నారు.

# యోగాసన అభ్యసనం ఆరోగ్యానికి మాత్రల పనిచేస్తుంది.

ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో భాగ స్వామ్యులు అవుతున్న యువత, మహిళలు యోగాను రోజువారీ దిన చర్యలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు రావు : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రతి ఒక్కరూ యోగ ప్రాధాన్యత తెలుసుకొని అనుసరించాలి :శాసనసభ్యులు పితాని సత్యనారాయణ



పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: నివాస్ న్యూస్ ప్రతినిధి యోగాను రోజువారీ దినచర్యలో భాగంగా చేసుకోవడంద్వారా అనారోగ్య సమస్యలు రావని, ఒక్కొక్క ఆసనం ఒక్కొక్క మాత్ర లాగా పనిచేస్తుందని జిల్లా కలెక్ట తెలిపారు.మంగళవారం ఉదయం పెనుగొండ మండలకేంద్రంలోనిచారిత్రాత్మకమైన వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం ఆవరణ నందు యోగాంధ్ర–2025లో భాగంగా సుమారు రెండు వేల మందితో నిర్వహించిన యోగా అభ్యాసన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ క్రీడాకారిణి మరియు యోగ మాస్టర్ ట్రైనర్ బి.శిరీష, ఆయుష్ శాఖ యోగా గురువులు బడుగు చంద్రశేఖర్, పడాల రామచంద్రారెడ్డి యోగ విశిష్టతను వివరిస్తూ చెప్పిన ఆసనాలను ఆసక్తిగా తిలకించారు చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు ఆసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర–2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. యోగపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన వశిష్ట గోదావరి వలందలరేవు ఒడ్డు న మే 27న యోగాంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. నేడు జూన్ మూడున పెనుగొండలో నిర్వహించిన కార్యక్రమంలో రెండు వేల మందివరకుభాగస్వాములై విజయవంతం చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఒక అరగంట వారి వారి రోజువారి ప్రణాళికలో యోగాను చేస్తే మానసిక ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా చేసే పనిలో ఆటంకాలు లేకుండా చేసుకోవచ్చునని తెలిపారు.అందరూ యోగాని తమ జీవితంలో భాగం చేసుకుంటూ ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, దాని ద్వారా ఆరోగ్యం బాగుపడుతుందన్నారు.



నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. ప్రజలు తమ జీవన విధానంలో యోగాను భాగంగా చేసుకుని ఆరోగ్యమైన జీవనం సాగించాలన్నారు. ఆరోగ్యానికి ఒక్కొక్క ఆసనం ఒక మాత్రలా పనిచేస్తుందన్నారు. ప్రాణాయామం, బ్రమరి ఆసనాల ద్వారా తక్షణ ఫలితం కనిపిస్తుందని, మిగతా ఆసనాలు ఒకటి, రెండు రోజుల్లో ఫలితాలనుఇస్తాయన్నారు. యోగ సాధన అనేది మనస్సును లగ్నం చేయడంతో పాటు ఏకాగ్రత పెంపొందడంతో పాటు మనిషి జీవన విధానంలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఇంతమంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగాను జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. జూన్ 21వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 5,800 మంది యోగా శిక్షకులు ఉన్నారని, సమయం దొరికినప్పుడు ప్రతి ఒక్కరూ యోగ చేయాలని తెలిపారు. ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన యోగ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ ను నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ డా.శ్రీ వేద, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ.వి అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, తహసిల్దార్ జి.అనిత కుమారి, ఎంపీడీవోటి.సూర్యనారాయణమూర్తి, గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి , వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు అండగా.. మదినిండా పండుగ

- రేపే రూరల్ నియోజకవర్గ ఎలక్ట్రిల్ ట్రై సైకిళ్ల పంపిణీ, కూటమి నాయకుల ఆత్మీయ సమావేశం
- విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి
- విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 800 ట్రై సైకిళ్ల అందజేత
- హాజరు కానున్న ఎంపీ వేమిరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి దివ్యాంగులకు అండగా నిలుస్తూ.. వారి మదిలో సంతోషం నింపుతూ ఒక ఉన్నతాశయంతో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చేరుకుంది. ఈ నెల 4న బుధవారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించనుండగా.. విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే సభా ప్రాంగణానికి ట్రై సైకిళు చేరుకున్నాయి. ట్రై సైకిళ్ల పంపిణీ అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గస్థాయి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరగనుంది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు.. రాజకీయాల్లో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ.. పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యేల సహకారంతో ఇప్పటికే కోవూరు, ఉదయగిరి, కందుకూరు, కావలి నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు, దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ పూర్తి చేయగా.. ఆత్మకూరులో మంత్రి ఆనంతో ఆత్మీయ సమావేశం, ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ చేపట్టగా.. ఇప్పటికే ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, కందుకూరు, కావలి నియోజకవర్గాల్లో ఎంపీ వేమిరెడ్డి ట్రై సైకిళ్లు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ విలువ రూ.45 వేలకు పైనే ఉండగా.. ట్రై సైకిళ్లు అందించడంతో పాటు వాటి నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

ప్రస్తుతం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దాదాపు 100 మంది దివ్యాంగులను గుర్తించి వారికి ట్రై సైకిళ్లు అందించనున్నారు. ఇప్పటివరకు పూర్తయిన నియోజకవర్గాల్లో దాదాపు 800 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి ట్రై సైకిళ్ల పంపిణీ, ఆత్మీయ సమావేశం ఈ నెల 4న బుధవారం ఉదయం 10:00 గంటలకు నెల్లూరు సమీపంలోని కనుపర్తిపాడులో ఉన్న విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నారు. సమావేశానికి సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రధాన కాలువ రేవు పరిశుభ్రతకు చర్యలు

ఆలమూరు (కోనసీమ) :నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంలోని చొప్పెల్ల ప్రధాన కాలువ రేవు పరిశుభ్రతకు ఎంపీటీసీ జాంపోలు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాంపోలు మాణిక్యం (అబ్బు), వెలిశెట్టి రాంబాబు, ఆకుల నాగన్న సహాయ సహకారాలతో మంగళవారం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ సుమారు ఏడాదిన్నర క్రితం ప్రధాన కాలువలో భారీ మర్రి వఅక్షం పడిపోయిందన్నారు. అప్పటినుండి ఇరిగేషన్ శాఖ ఇంతవరకు పట్టించుకోకపోవడంతో కాలువ నీరుతో పాటు వచ్చే చెత్త, ఇతర వ్యర్థాలతో నిండిపోయి అవి కుళ్లిపోయి, ఆ ప్రదేశం అంతా దుర్వాసన వెదజల్లుతుందన్నారు. అయితే ఇక్కడ ఒక హ్యాండ్ పైపు ఉందని, దాని ద్వారా వచ్చే త్రాగునీరు పరిశుభ్రంగా ఉంటుందని, చుట్టుపక్కల గ్రామస్తులు తీసుకుని వెళ్లి త్రాగుతూ ఉంటారు. అలాగే ఇక్కడ అభయాంజనేయ స్వామి గుడి ఉందని, నిత్యం యాత్రికులు వచ్చి దర్శించుకుంటారని అన్నారు. ప్రస్తుతం ఆ ప్రదేశానికి వెళ్లడానికే స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనిపై ఇరిగేషన్ శాఖ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకపోయిందన్నారు.


# ఫ్లాప్ అవుతున్నా.. ఈ పాప స్టెప్పులకు కోట్లే!



2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. ఒకప్పటి మిస్ యూనివర్స్, బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశీ రౌతేలా చేసిన సినిమాలు తక్కువే అయిన పాపులారిటీ మాత్రం చాలా ఎక్కువగా ఉంది. ఎక్కువగా కమర్షియల్ యాడ్స్, ఫోటోషూట్ లతో ఊర్వశీ దేశ వ్యాప్తంగా విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. అందుకే ఆమె కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే చేస్తోన్న హీరోయిన్ రేంజ్ లో రెమ్యునరేషన్ తీసుకుంటుంది. ఈ మధ్యకాలంలో టాలీవుడ్ లో కూడా ఊర్వశీ హాట్ ఫేవరేట్ గా మారిపోయింది. మెగాస్టార్ చిరంజీవి వాల్తేర్ వీరయ్యలో బాస్ పార్టీ సాంగ్ లో ఈ బ్యూటీ డాన్స్ చేసింది. ఆ సాంగ్ కోసం కోటికి పైగానే రెమ్యునరేషన్ ని ఊర్వశీ అందుకుందంట. తరువాత ఏజెంట్, పవన్ కళ్యాణ్ బ్రో, రామ్ పోతినేని స్కంద సినిమాలలో ఈ భామ ఐటెం సాంగ్స్ చేసింది. 2 నుంచి 4 నిమిషాల నిడివి ఉన్న ఈ సాంగ్స్ కోసం ఊర్వశీ గట్టిగానే వసూలు చేసింది. కోటి నుంచి రెండు కోట్ల మధ్యనే సినిమాకి ఆమె డిమాండ్ చేస్తోందని టాక్ వినిపిస్తోంది. అయిన కూడా టాలీవుడ్ దర్శక, నిర్మాతలు కచ్చితంగా తమ చిత్రాలలో ఐటెం సాంగ్స్ కి ఊర్వశీ అయితేనే బెటర్ అని అనుకుంటున్నారు. రెమ్యునరేషన్ ఎంతైనా చెల్లించి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ కారణంగా ఈ బ్యూటీకి పెద్ద సినిమాల్లో ఐటెం సాంగ్స్ ఆఫర్స్ ఎక్కువగా వస్తున్నాయి. హీరోయిన్స్ ఈ మధ్యకాలంలో ఐటెం సాంగ్స్ కి సిద్ధమైపోయారు.

# లక్షల్లో ఎగవేసారని శృంగార నటి లబోదిబో


హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. హైదరాబాదీ అమ్మాయి కోటి కలలతో ముంబైలో అడుగుపెట్టింది. అక్కడ అనుకోని పరిస్థితులు ఎదురయ్యాయి. గాడ్ ఫాదర్ లేని చోట నటిగా ఎదగాలంటే చాలా వేధింపులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. బాలీవుడ్ లో తనకు అలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని ఈ నటి గతంలో వెల్లడించింది. కానీ తప్పదు.. కాలగమనంలో చాలా రాజీపడాల్సి వచ్చిందని అంగీకరించింది. ప్రతిభతో కొన్నేళ్ల పాటు నటనలో కొనసాగి చివరికి శృంగార సినిమాల్లోను నటించాల్సిన వచ్చింది. నిజానికి అందం, ప్రతిభ కంటే ఇండస్ట్రీలో తన స్థాయిని, స్థానాన్ని నిర్ధేశించే ఇంకా ఎన్నో విషయాలు ఉంటాయని ఈ నటి లైఫ్ నిరూపించింది. సీరియల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం ప్రస్తుతం సోషల్ మీడియాల్లో తన గోడు వెల్లబోసుకుంటున్న ఈ బ్యూటీ పేరు షెర్లిన్ చోప్రా. అందరికీ సుపరిచితమైన నటి. టాలీవుడ్ బ్లాక్ బస్టర్ తనదైన అందం, నట ప్రతిభతో కట్టి పడేసిన



షెర్లిన్ ఆ తర్వాత కెరీర్ స్ట్రగుల్ నుంచి బయటపడేందుకు చాలా సాహసాలు చేసింది. ముఖ్యంగా హిందీ సినీపరిశ్రమలో రాణించాలనే తన కలను నెరవేర్చుకోలేకపోయింది. ఇటీవల ఈ బ్యూటీ శృంగార చిత్రాలకు పరిమితమైంది. అయితే షెర్లిన్ తనకు జరిగిన ఒకానొక మోసం గురించి బహిరంగంగా వెల్లడించింది. తనతో మూడు శృంగార చిత్రాలు తీసి చెల్లించాల్సిన 48లక్షల పారితోషికాన్ని చిత్రనిర్మాత ఎగవేసాడని షెర్లిన్ ఆరోపించింది. అమ్మాయిలతో డర్టీ పని చేయమని బలవంతం చేసి, చివరికి డబ్బు ఎగవేసారని, నైతికత టాటాల్ని చూసి నేర్చుకోవాలని షెర్లిన్ వ్యాఖ్యానించింది. డబ్బు అడిగినందుకు బెదిరించారని కూడా వాపోయింది. టాటాలు నిజాయితీగా వ్యాపారం చేస్తారు. కానీ ఇక్కడ నిర్మాతలు కళాకారులను బెదిరిస్తారని అంది. పూర్తిగా తన బకాయి వసూలు చేసే వరకూ సదరు నిర్మాతను వదిలిపెట్టేది లేదని కూడా షెర్లిన్ వార్నింగ్ ఇచ్చింది. చెల్లించకుండా ఎగ్గొట్టిన పెండింగ్ పేమెంట్ 48 లక్షలు ఎలా అయినా వసూలు చేస్తానని షెర్లిన్ శపథం చేసింది. తనకు దుర్గామాత ఆశీస్సులు ఉన్నాయని కూడా ఈ సందర్భంగా తెలిపింది.

# జలకాలాటలో ప్రియాంక చోప్రా

ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మరోసారి హైదరాబాద్ వచ్చింది. మహేష్ బాబు, రాజమౌళి సినిమా షూటింగ్ కోసం ఆ మధ్య హైదరాబాద్‌కి వచ్చిన ప్రియాంక చోప్రా మరోసారి షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో స్విమ్మింగ్ పూల్‌లో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రియాంక చోప్రా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఈ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ప్రియాంక చోప్రా సొంతం అంటూ అభిమానులు అంటూ ఉంటారు. ఆ అందంను కాపాడుకునేందుకు ప్రియాంక చోప్రా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. అందులో భాగంగా స్విమ్మింగ్ చేస్తూ ఉంటుంది. సీరియల్స్‌పై సమంత కామెడీ ప్రయోగం తాజాగా హైదరాబాద్‌లో స్విమ్మింగ్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎల్లో బికినీ ధరించిన ప్రియాంక చోప్రా జల కన్య మాదిరిగా కనిపిస్తోందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముద్దుగుమ్మ ప్రియాంక చోప్రా సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్స్ కలిగిన ఇండియన్ హీరోయిన్గా నిలిచిన విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రియాంక చోప్రాకి 92.5 మిలియన్



ఫాలోవర్స్‌ను కలిగి ఉంది. ఈ స్థాయి ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్న ప్రియాంక చోప్రా అందుకు తగ్గట్లుగా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, తన డైలీ రొటీన్‌ను సైతం షేర్ చేస్తూ ఉంటుంది.

## నివాస్ సినిమా న్యూస్



అన్వేషిజైన్ హాట్ ఇన్ బ్లాక్